షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 3 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## తెలంగాణలో 6 నుంచి
# ఒంటిపూట బడులు

- ఆరో తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా కులగణన ప్రారంభం
- ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే ఒంటిపూట..
- రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు వర్తిస్తుంది
- హైస్కూళ్లు యథావిధిగా నడుస్తాయన్న ప్రభుత్వం

హైదరాబాద్

తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్. నవంబర్ 6వ తేదీ నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. వేసవి కాలం కాదు.. అలాంటప్పుడు హాఫ్‌డే స్కూల్స్ ఎందుకు పెడుతున్నారనే అనుమానం రావొచ్చు. ప్రైమరీ స్కూళ్లు ఒంటి గంట వరకే నడిచినా మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని ఆదేశాలు తెలంగాణలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. - మిగతా3లో


## కొంతకాలంగా యూనివర్సిటీలపై
# నమ్మకం సన్నగిల్లుతోంది



- కొత్తగా నియమితులైన వీసీలతో సీఎం సమావేశం
- వర్సిటీల విశ్వాసం పెంచేలా పని చేయాలని సీఎం సూచన
- వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలన్న సీఎం
- యూనివర్సిటీలపై నమ్మకం కల్గించేలా పనిచేయాలి
- యూనివర్సిటీల్లో వ్యవస్థలు దెబ్బతిన్నాయి.
- వైస్ ఛాన్సలర్లకి ఎవరి ప్రభావితంతో పోస్టులు ఇవ్వలేదు
- వీసీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డితో అన్ని యూనివర్సిటీ ల నూతన వైస్ ఛాన్సలర్లు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణా రెడ్డి.సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి శనివారం బేటీ అయ్యారు. అయన వైస్ ఛాన్సలర్లకి దిశానిర్దేశం చేసారు. రేవంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ లపైన నమ్మకం కల్గించేలా పని చేయాలి. కొంత కాలం గా యూనివర్సిటీ పైన నమ్మకం - మిగతా3లో



# జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- సరిహద్దుల్లో ఎలాంటి భద్రతా లోపం లేదు
- ఉగ్రవాదులకు భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయి
- ఇది భద్రతా లోపాల సమస్య కాదు. గతంతో పోలిస్తే దాడులు తగ్గాయి



# హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ

- ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్
- కసబ్ మృతిని ధ్రువీకరించిన హమాస్
- అతడు తమ పొలిటికల్ చీఫ్ కాదని, లోకల్ గ్రూప్ అధికారి మాత్రమేనని స్పష్టీకరణ

## రేవంత్ రెడ్డి పూర్తి కాలం
# సీఎంగా ఉంటారు



- రేవంత్ రెడ్డిని మారుస్తారనే ప్రచారంపై స్పందించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రేవంత్ రెడ్డిని మార్చబోరన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సమస్యలు ఉంటే టీకప్పులో తుపానులా సమసిపోతాయని ఆశాభావం
- త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తాం
- గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తాం

హైదరాబాద్

తెలంగాణలో సీఎం మార్పుపై గతకొద్ది రోజులుగా జరుగుతున్న ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం - మిగతా3లో


## డియర్ ప్రధాని మోదీ గారూ...
# మేమేం చేశామో చూడండి



- 'ప్రియమైన మోదీ జీ'.. ఎక్స్‌లో సీఎం రేవంత్ సంచలన పోస్ట్
- అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దన్న ఖర్గే
- కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు
- తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం
- నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నాం

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా స్పందించిన సీఎం.. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చేసిన వ్యాఖ్యలపై ధీటైన సమాధానం ఇచ్చారు. కేంద్రం చేసిన అవాస్తవాలపై స్పష్టత ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు సీఎం. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే - మిగతా3లో



## కేదార్‌నాథ్ ఆలయం
# నేటి నుంచి బంద్

- శీతాకాలం వస్తున్న నేపథ్యంలో తగిన ఆచారాలతో బంద్ చేస్తారు
- లార్డ్ కేదార్‌నాథ్ ద్వారపాలకుడైన భుకుంత్ భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరు నెలల పాటు మూసివేస్తారు
- అప్పటి నుంచి ఈ పండుగను భాయ్ దూజ్‌గా జరుపుకుంటారు.

## బీజేపీలో దక్కుతున్న గౌరవం ఏమిటో మహేశ్వర్ రెడ్డి ఆలోచించాలి...



- కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ ఏ పార్టీలోనూ లేదన్న టీపీసీసీ చీఫ్
- మోదీ వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేస్తారని ఆగ్రహం
- అయినా రాహుల్ గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారు

## ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్

- అనంతనాగ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదుల కాల్చివేత
- ఆర్మీ జవాన్ హిలాల్ అహ్మద్ భట్ హత్య ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు
- భట్ గత అక్టోబర్ మొదటి వారంలో అపహరణకు గురయ్యారు
- ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం

## రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- బీఆర్ఎస్ పరీక్షలు నిర్వహిస్తే.. 50వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారు
- బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్లలో 1,16,000 పోస్టులు భర్తీ చేసింది
- నియామకాలపై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం

హైదరాబాద్

రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్లలో 1,16,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. నియామకాలపై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. 50వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారని.. ఈ ఉద్యోగాలు గత ప్రభుత్వంలోనే నోటిఫై చేసి పరీక్షలు నిర్వహించామన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామకపత్రాలు ఇచ్చి తాము ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి హామీ - మిగతా3లో



# రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే సామేలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 02**
రైతులు తాము చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని ధర్మారం అడ్డ గూడూరు రేపాక( డి ) చౌళ్ళ రామారం కోటమర్తి గ్రామాలలో జిల్లా గ్రామీణ సంస్థ - సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/-, బి గ్రేడ్ కు 2300/-, సన్న వడ్లకు అదనంగా 500/- రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఐకెపి నిర్వాహకులు అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రంల వద్ద రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టి మట్టి తాలు లేకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ డిపిఎం సునీల్ ఏపిఎం వెంకటేశ్వర్లు సి సి ఎస్ జి ప్రసాద్ సీసీ యాదయ్య ఎంపీడీవో శంకరయ్య కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య అడ్డ గూడూరు మండల వ్యవసాయ అధికారి పాండురంగ చారి ఏ ఈ ఓ లు దయాకర్ నవనీత అక్షర కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్ గుండిగ జోసఫ్,వల్లంభట్ల రవీందర్ బొమ్మ గాని లక్ష్మయ్య గంగరాజు పాశం సత్యనారాయణ నిమ్మనగోటి జ్యోజి ఇటికాల చిరంజీవి బాలెంల సైదులు నర్సిరెడ్డి బాలెంల సాగర్ చుక్క యాదగిరి కడారి రమేష్ ఐకెపి సెంటర్ నిర్వాహకులు మహిళా సంఘం లీడర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వే సన్నాహక సమావేశం





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 02:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కేవిఆర్ గార్డెన్స్ కొంపల్లి లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు విజయవంతం చేస్తూ ప్రతి ఇంటికి కుల గణన సర్వే నిర్వహించి అధికారులకు సహకరించాలని తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గణన సర్వే లో ప్రతి ఒక్కరు పాత్రులై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి మైనంపల్లి హనుమంతరావు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి జంగయ్య యాదవ్ పరమేశ్వర్ రెడ్డి బండి రమేష్ డాక్టర్ జి.వి.వెన్నెల డిసిసి అధ్యక్షులు కే.యమ్ ప్రతాప్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్న శివారెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని జిల్లా నాయకులు బ్లాక్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ నాయకులు యువజన కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ ఎస్సి ఎస్టీ సెల్ మైనారిటీ కాంగ్రెస్ ఎన్ఎస్ యూఐ ఐఎన్టియుసి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మోత్కూరు సబ్ డివిజన్ లో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవ వేడుకలు

విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి ఏ ఈ ఉమా



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 02**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల విద్యుత్ ఏఈ ఉమా మండల కేంద్రంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మోత్కురు సబ్ డివిజన్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రాంత విద్యుత్తు సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్తు వినియోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో అడ్డ గూడూరు మోత్కూరు ఆత్మకూర్ గుండాల మండలం లోని రైతులు వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ విద్యుత్తు సమస్యలు అధికారులకు వినతి పత్రం ద్వారా తెలియ పరిస్తే వెంటనే అక్కడ ఉన్న విద్యుత్తు అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు . మండలంలోని అన్ని గ్రామాల వినియోగదారులు ఈ వేడుకలను విజయవంతం చేయాలని విద్యుత్తు మండల అధికారి ఉమా విజ్ఞప్తి చేశారు

# విప్లవకారుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి




-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 02:** భూమి భుక్తి విముక్తి కోసం కొనసాగిన భారత విప్లవ ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవకారుల ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని ప్రజలంతా శ్రామిక రాజ్య స్థాపనే ధ్యేయంగా విప్లవోద్యమం లో భాగస్వాములు కావాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబరు 1 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు విప్లవోద్యమం లో అమరులైన వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఖిలా వరంగల్ శివ నగర్ నర్సంపేట ఖానా పురం మండలం అశోక్ నగర్ కేంద్రాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో 78 సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజల కనీస మౌలిక సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద పెట్టుబడి దారి విధానాల వలన దేశంలో పేదరికం నిరుద్యోగం కుల మత ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పౌరుల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తిని దెబ్బ తీస్తూ, దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ దేశాన్ని మతోన్మాద ఫాసిజం వైపు తీసుకెళ్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను ప్రభుత్వాలను విమర్శించే ప్రజాస్వామిక వాదులను, కమ్యూనిస్టు విప్లవకారులను "ఉపా"లాంటి నల్ల చట్టాల పేరిట అక్రమ నిర్బంధాలకు, తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా ఆక్షేపించారు. ఏజెన్సీలోని ఆదివాసి, గిరిజనులను అణచివేసే ఆపరేషన్ కుమార్ ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నాటుకుపోయిన భూస్వామ్య అవశేషాలను నేటి పెట్టుబడి దారి వ్యవస్థను కూకటి వేళ్లతో పెకలించి వేసి నూతన ప్రజాస్వామిక విప్లవమే ధ్యేయంగా అమరవీరుల స్ఫూర్తితో ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు మైదం పాణి అర్షం అశోక్ అడ్డూరి రాజు పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు అంకుష్ స్వామి ధార లింగన్న కత్తుల కొమురయ్య గట్టు కొప్పుల రవి జవహర్ లాల్ మనోహర చారి వీరారెడ్డి సాంబయ్య మురళి అమర్ లక్ష్మి చంటి ప్రభాకర్ సుదర్శన్ రాజశేఖర్ ఉల్లంగుల సారంగం వెంకన్న మధు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మారబోయిన రాములు యాదవ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 02:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన మారబోయిన రాములు యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కుల గణన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే బీసీ కుల గణన రిజర్వేషన్ల పెంపు కోసం జీవో నెంబర్ 18 ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికైనా బీసీ కుల గణనలో భాగంగా వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని బీసీ నాయకులు పార్టీలకతీతంగా మన హక్కులను సాధించు కోవడానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కులాలను ఏకం చేస్తున్న బీసీ ల రథసారథి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట కలిసి నడవడానికి ముందుకు రావాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం మారబోయిన రాములు మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన వారిని ఒక్క తాటి పైకి తీసుకు రావాలని అహర్నిశలు కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బీసీ ఉద్యమంలో జిల్లా వ్యాప్తంగా బీసీ ల బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీ కాంత్ అడ్వకేట్ నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి కోడి అశోక్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శివరాత్రి ఎల్లస్వామి ఓర్సు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీ ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 02:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన వట్టం చిన్న బుచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు బుచ్చయ్య మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం మరణించిన పోలు సలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న మాజి వార్డు మెంబర్ పొనుగోటి ప్రవీణ్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ ఈసం నరసయ్య యూత్ అధ్యక్షులు కుస మునిందర్ బీసీ సెల్ అధ్యక్షులు కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్,పెండ్లి రాజు బుడిగే కొమురయ్య కదూర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు పీసరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అర్వింద్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 02:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఇటీవల గుండె పోటు తో మరణించిన కోరుట్ల బిజెపి సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య కుటుంబాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ధర్మపురి అరవింద్ వెంట కోరుట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయి చంద్ సీనియర్ నాయకులు తునికి భాస్కర్ తిరుమల వాసు బిజెపి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా జిల్లా దీపారాణి



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 02:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జిల్ల దీపారాణి ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ శనివారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా దీపారాణీ మాట్లాడుతూ పద్మశాలి మహిళల సంక్షేమానికి చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు,తన నియామకానికి సహకరించిన పద్మశాలి నాయకులు వాసం భూమా నందం రుద్ర శ్రీనివాస్ గుంటుక ప్రసాద్ తో పాటు రాష్ట్ర జిల్లా పట్టణ మండలాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరా మహిళ శక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి

– దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 02:** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 1 కోటి 2 లక్షల రూపాయల చెక్కు లను మహిళా సంఘాలకు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూత నందించి ప్రోత్సహిస్తుందన్నారు.మహిళలు మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళా సంఘం సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళ ఇందిరా శక్తి పథకం'లో పెరటి కోళ్ల పెంపకం,ఇందిరా డెయిరీ, మిల్క్ పార్లర్లు,మహిళ క్యాంటీన్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు,మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు తీసుకుని వ్యాపార రంగంలోరాణించాలన్నారు.మహిళా సాధికారిత లో భాగంగా ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత,ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను తమ ప్రభుత్వం ఐకేపీ కి అప్పగించిందన్నారు. అంతే కాక ఔత్సాహిక మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు శిల్పారామంలో ప్రత్యేక స్టాల్ లను ఏర్పాటు చేశామని తెలియజేస్తూ మహిళ సంక్షేమమే తమ ప్రభుత్వ ధేయ్యమని తెలిపారు.

## మరిపెడ మండలంలో విస్తృతంగా జనవిజ్ఞాన సభ్యత్వ నమోదు కార్యక్రమం






**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 02:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో విస్తృతంగా జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మూఢ నమ్మకాలు పారదోలాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంత్రాలు చేత బడులు వంటివి గ్రామాల్లో ప్రజలు నమ్మవద్దని అన్నారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల తహసిల్దార్ సైదులు మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్ సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనంతరావు జడ్పీ హెచ్ ఎస్ ఉపాధ్యాయ బృందానికి సభ్యత్వాలను అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జనార్ధన చారి చెకుముకి కన్వీనర్ సుభాన్ కోశాధికారి లాల్ చంద్, పర్యావరణ కన్వీనర్ మంగు, సామాజిక న్యాయం విభాగం శ్రీశైలం సమతా కన్వీనర్ రాజకుమారి కార్యదర్శి స్వప్న ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థిని సేవిక డాక్టర్ చదువుకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 02:** నర్సంపేట నియోజకవర్గ ఖానా పురం మండలంలోనిమంగళవారిపేట గ్రామానికి చెందిన భూక్యా సేవిక తండ్రి దేవేందర్ కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దేవేందర్ పెద్ద కుమార్తె సేవిక పుట్టెడు దుఃఖానికి తోడు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. సేవిక కు చదువు మీద ఆసక్తి తో సామాజిక మాధ్యమాల ద్వారా చదివి నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యి మంచి ర్యాంకు తెచ్చుకుంది. కలకత్తాలో మెడికల్ సీట్ పొందింది. కుటుంబం ఆర్థిక కష్టాల్లో ఉన్నందున చదువు ఆగి పోకూడదని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ గాని నవీన్ గౌడ్ , పూలు నాయక్ స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు.కాగా బాధిత కుటుంబ సభ్యులను పిలిపించుకుని సేవిక డాక్టర్ చదువులకు సంవత్సరానికి రూ.2 లక్షల చొప్పున 4 సంవత్సరాల ఖర్చు తానే భరిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భరోసా ఇచ్చారు. డాక్టర్ చదువులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి సేవిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన వరంగల్లు బీసీ సంఘం నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 02 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమగ్ర కుల గణన లో భాగంగా శనివారం హన్మకొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ తో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు హాజరై బిసి కమిషన్ కమిటీ చైర్మన్ జి. నిరంజన్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన జరుగుతుందంటే జిల్లాల వారీగా బీసీ కమిషన్ సమావేశాలు జరుగుతున్నాయంటే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే అని అన్నారు. జాజుల శ్రీనివాస్ తీసుకున్న బిసి మిలియన్ మార్చ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని హైకోర్టులో పిటిషన్ వేయడంతో హైకోర్టు బీసీలకు అనుగుణంగా కుల గణన చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని తీర్పుని ఇవ్వడం జరిగిందన్నారు. దానిలో భాగమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన కోసం బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కులాల వారీగా అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించి విద్యా ఉపాధి లో కూడా 50 శాతం వరకు బీసీలకు ఆకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చట్టసభలో బీసీలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బీసీ కమిషన్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ మెమోరాండం అందజేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీ కాంత్ జిల్లా కార్యదర్శి కురిమిళ్ళ రమేష్ చారి ఖానా పురం మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం





– ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
– సన్న రకాలకు క్వింటాలుకు 500 అదనంగా చెల్లింపు
– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 02:** అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ కొంటామని సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని,అన్న దాతలు ఎవరు అధైర్య పడకూడదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మదనా పురం మండల కేంద్రాల్లో వనపర్తి రోడ్డు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు అధికారులతో కలసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నే విక్రయించాలన్నారు.ధాన్యం ఏ గ్రేడ్ రూ. 2,320, బీ గ్రేడ్ రూ.2,300, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామన్నారు.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. తాలు, తరుగు పేరిట దోచుకున్నారని విమర్శించారు.ఓ వైపు బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు.త్వరలో సాంకేతిక మరియు ఇతర కారణాలతో మాఫీ కానీ రుణాలను డిసెంబర్ లో 31 లోపు మాఫీ చేస్తామని అన్నారు.

పదవులు పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతల పై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని సూచించారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని,గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్,మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసెంబర్ లో సర్పంచు ఎన్నికలు.. మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 02:** స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్ లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని వచ్చే సంక్రాంతి నాటికి కొత్త పాలక వర్గాలు కొలువు తీరుతాయని అన్నారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి... తెలంగాణలో సీఎం మార్పు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తమ ప్రభుత్వానికి ఇంకా నాలుగేండ్ల ఒక నెల పీరియడ్ ఉందని అప్పటి వరకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నే కొనసాగుతారన్నారు. కాంగ్రెస్ రెండవ సారి అధికారంలోకి వచ్చాక సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ప్రతిపక్షాలు అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

**ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రత్యేక యాప్:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక యాప్ సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక లో ఈ ప్రత్యేక యాప్ దే కీలక పాత్ర అని అందుకే ఇంత సమయం పట్టిందన్నారు. ఆధార్ తో సహా అన్ని వివరాలు యాప్ లో పొందుపరుస్తామని తెలిపారు. ఈనెల 5,6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేస్తామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని, స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదన్నారు. నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, పేదరికమే ప్రామాణికంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు.ఇంట్లోని మహిళల పేరుతోనే ఈ ఇండ్లు మంజూరు చేయబోతున్నట్లు తెలిపారు. 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

**లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే డిజైన్:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవని మంత్రి చెప్పారు. లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చని స్పష్టం చేశారు. 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్మాణ దశల వారీగా లబ్దిదారులకు చెల్లింపులు చేస్తామన్నారు. పునాదికి లక్ష, గోడలకు లక్షా 25వేలు, శ్లాబ్‌కు లక్షన్నర ఇల్లు పూర్తయ్యాక మరో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు మిగతా మొత్తాన్ని రాష్ట్రమే భరిస్తుందన్నారు. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించబోతున్నామని ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు నిర్మించేలా చూస్తామన్నారు. ప్రభుత్వం తరపున 5 లక్షల సాయం ఇస్తామని లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితిని బట్టి ఇంకా కట్టుకోవచ్చన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600-800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తామన్నారు.

**స్థలాలు లేని వారికి రెండో దశలో..**



ఇండ్ల స్థలాలు లేని వారికి 2వ దశలో ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి తెలిపారు. నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తామన్నారు. ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ తదితర ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు , డ్రైనేజ్ తదితర మౌళిక వసతులను ప్రభుత్వంమే సమకూరుస్తుందన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఇండ్ల నిర్మాణం విషయంలో కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటామన్నారు. ఏమీ ఇవ్వకపోయినా ఇండ్లను నిర్మించి పూర్తి చేస్తామన్నారు. ఎలాంటి బేషజాలకు పోవడం లేదని, మాకు ఇగోలు లేవన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్లు అడగలేదన్నారు.

# భక్తి శ్రద్ధలతో జమ్మికుంట పట్టణంలో
# గ్యారిమి షరీఫ్( జెండా) పండుగ వేడుకలు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి 02:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల గ్యారిమి షరీఫ్ జెండా పండుగను ముస్లింల అతి పవిత్రమైన మాసం రబ్బి ఉల్ సానిలో ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో గ్యారిమి షరీఫ్ కు ప్రత్యేక స్థానం ఉంది... క్రీ,, 1078( 1రంజాన్ 471 హిజ్రి) సంవత్సరంలో ఇరాక్ దేశంలోని జిలాన్ గ్రామంలో హజ్రత్ అబుసాలెహ్ ముసా మరియు సయ్యదా అబుల్ ఖైర్ ఫాతిమా దంపతులకు హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని రహ్మతుల్లా అలై అనే కుమారుడు జన్మించాడు. చిన్న తనంలోనే తండ్రి పోగొట్టుకున్న హజ్రత్ గౌసే ఆజమ్ తల్లి సంరక్షణలో పెరిగి అల్లాహ్ సందేశాలు, ఖురాన్ బోధనలను తల్లి వద్దే నేర్చుకున్నారు. 18 సం"ల వయసులో ఆధ్యాత్మిక చదువు కోసం ఆ రోజుల్లో చదువుల నిలయంగా పిలువబడే బాగ్దాద్ నగరానికి చేరుకొని బాగ్దాద్ లో విద్యను అభ్యసిస్తూ అల్లాహ్ సందేశాలను ఇస్లాం బోధనలు ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తూ తాను నేర్చుకున్న విద్యా బుద్ధులను ఇతరులకు బోధిస్తు అల్లాహ్ వద్ద మహబుబె సుభాని గా పిలువబడ్డారు. ఆయన జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో సుఖ జీవనం గడపగలిగారు. హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని క్రీ,,శ,, 1167(11 రబ్బి ఉల్ సాని561 హిజ్రీ)లో భగవంతుడి లో లీనమైన ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం ముస్లింలు జరుపుకునే పండుగే గ్యారీ మీ షరీఫ్.... గ్యారీవీ షరీఫ్ వేడుకలు సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శనివారం రోజున సాయంత్రం ఫాతేహఖ్వాని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెండా ఊరేగింపు చేసి హజ్రత్ గౌసే ఆజమ్ దస్తగిర్ రహ్మతుల్లాహ్ అలై జెండా గద్దె వరకు ముస్లిం యువకులు భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కీర్తనలతో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల ఉన్న జెండా గద్దె వద్ద ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముస్లింల మత గురువు మౌలానా మొహమ్మద్ జహీరుల్ ఖాద్రి మౌలానా నసీర్ ఖురేషి ధార్మిక తేజోమయ ఉపన్యాసం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎంఎ రషీద్,స్ఫూర్తి యూత్ అధ్యక్షుడు ఎంఎ ఆబిద్, వైస్ ప్రెసిడెంట్ ముసు, కోశాధికారి షఫీ,సహాయ కార్యదర్శి నయీమ్, సాదిక్, ఆర్మీ సలీం, ఫయాజుద్దీన్, సైఫుద్దీన్, కైఫ్, తాజుద్దీన్, యూత్ కమిటీ పాటు ముస్లిం యువకులు పాల్గొన్నారు...

## ఇరుకుల్ల మాజీ ఉప సర్పంచ్
## ముత్యం శంకర్ గౌడ్ సీలింగ్ ఫ్యాన్ల వితరణ



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 02 :** కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో స్వశక్తి మహిళా సంఘం భవనంలో కీర్తిశేషులు ముత్యం లక్ష్మి ముత్యం వీరయ్య గౌడ్ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇరుకుల్ల మాజీ ఉప సర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్ 6 సీలింగ్ ఫ్యాన్లు కొనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి మమ్మల్ని ఎంతో ఉన్నత విద్య చదివించి ఉన్నత స్థానానికి తీసుకు రావడం వల్ల మేము ఈరోజు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారి కష్టార్జితం తోనే మేము నేడు ఈ స్థాయిలోకి వెళ్ళామని వారి ఆశీస్సులు మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఏ పావని గ్రామ సంఘం కార్యదర్శి పుష్పలత గ్రామ అన్ని మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఏఐటీయూసీ
## 105వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 02:** ఏఐటియుసి105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మిక సంఘం నాయకులు కార్మికులతో కలిసి ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఎఐటియుసి ఆవిర్భావం జరిగిందని ఆనాడు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు, బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు పిఎఫ్, గ్రాట్యుటి చట్టాలను తీసుకు వచ్చిందని నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి గత పాలనలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను కాల రాయడమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఉద్యోగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు బర్ల లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, మధురమ్మ, వాజిద్, ప్రకాష్, పోచయ్య, సాయిలు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి ముజీబ్ తదితర కార్మికులు పాల్గొన్నారు

## 2025 జనవరి 01 వరకు
## 18 సంవత్సరాల నిండితే ఓటు హక్కుకు అవకాశం

ఇబ్రహీంపట్నం తహసిల్దార్ ప్రసాద్



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 02 :** 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల తహశీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాల్లోని యువతకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని ,2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు వాళ్లంతా 2024 నవంబరు 28 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఓటరు నమోదుకు ఫాం-6, అభ్యంతరాలకు ఫాం-7, సవరణలకు ఫాం-8 నింపాలి. %జశీవతీం.వఏఱ.స్త్రశీజ.ఱఅ% లేదా %జశీవతీ ష్ట్రవశ్రీజూశ్రీఱఅవ% యాప్ ద్వారా కూడా దరఖాస్తు చూసుకోవచ్చు.నవంబరు 09 శనివారం,10 అదివారం గ్రామ పంచాయతీ కార్యలయలలో బియల్ ఓలు ప్రత్యేక క్యాంపు ద్వారా తమ ఓటరు సవరణ, అభ్యంతరాలు ,కొత్త వాటికి దరఖాస్తులు చేసుకోవచ్చని, ఇతర సమాచారం కోసం టోల్ ప్రీ నెంబర్ 1950 కు చేయాలని తహసీల్దార్ ప్రసాద్ పెర్కోన్నారు.

### జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం

జమ్ము కశ్మీర్‌లో ఇటీవలే వరుస ఉగ్రదాడి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్‌లో టెర్రరిస్టుల దాడులు దురదృష్టకరమని అన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి భద్రతా లోపం లేదని.. ఉగ్రవాదులకు భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విలేకరులతో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 'జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడులు దురదృష్టకరం. ఇది భద్రతా లోపాల సమస్య కాదు. గతంతో పోలిస్తే దాడులు తగ్గాయి. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఉగ్రదాడులను ధీటుగా ఎదుర్కొంటున్నాం. ఇప్పటికే ఎంతో మంది ఉగ్రవాదులను మట్టుపెట్టాం. జమ్ము కశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి'

### హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ

హమాస్‌ను ఇజ్రాయెల్ దెబ్బ మీద దెబ్బ కొడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్‌ను కూడా హతమార్చింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమాస్ సీనియర్ అధికారి అయిన ఇజ్ అల్-దిన్ కసబ్‌ను వైమానిక దాడుల్లో హతమార్చినట్టు తెలిపింది. హమాస్ పొలిటికల్ బ్యూరోలో అతడు కీలకంగా ఉన్నట్టు పేర్కొంది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్, ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు వివరించింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులు అమలు పరిచేందుకు అతడికి అధికారం ఉందని తెలిపింది. కసబ్ సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా దాడుల్లో హతమైనట్టు ఐడీఎఫ్ పేర్కొంది. హమాస్ కూడా కసబ్ మృతిని ధ్రువీకరించింది.

## అకాల వర్షానికి దెబ్బతిన్న మిర్చి పంట

లబోదిబోమంటున్న రైతులు



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 02:** ఇటివల కురిసిన భారీ వర్షాలకు ఖరీఫ్ లో సాగు చేసిన వరి వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మిర్చి పంట భారీగా దెబ్బ తినడంతో మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు. మిర్చి తోటల్లో నీరు నిల్వ ఉండి ఉరకెత్తుతోంది. ఖానా పురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బోళ్ళ భిక్షపతి కౌలు భూమిలో ఎకరం మిర్చి పంట సాగు చేశాడు. ఇటివల అకాల భారీ వర్షం కురవడంతో మిర్చి తోటల్లో కి నీరు చేరింది. దీంతో మిర్చి తోటలు ఎందుకు పనికి రావంటూ వాపోయాడు. ఎకరాకు ఇప్పటికే దాదాపుగా రూ.70 వేలు ఖర్చు చేయడంతో లక్షలాది రూపాయలు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు దుఃఖంలో మునుగు తున్నారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖా అధికారులు పరిశీలించి నష్టం అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు.దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దానం




**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 02:** కుభీర్ మండలం లోని మాలేగాం గ్రామానికి చెందిన సురేష్ ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ పాల్గొని రక్తదాన మహత్తును వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, సాయినాథ్, జీవన్ దాన్ రక్త నిధి కేంద్రం నుంచి సహాయకులు గోపాల్, ప్రితం తదితరులు సురేష్ ను ప్రోత్సహిస్తూ పాల్గొన్నారు. వాడేకర్ లక్ష్మణ్ రక్త దానమూల్యాన్ని, సమాజానికి సేవ చేసే విధానాన్ని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ వీలైనంత మేరకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణాలను కాపాడగల సాధనం అని ఈ మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమం ద్వారా ఆనందిత ఫౌండేషన్ సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో మరో ముందడుగు వేసిందని అన్నారు

## డైట్, కాస్మటిక్ చార్జీల పెంపు పై ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు




**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబర్ 02:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దీపావళి కానుక లో భాగంగా డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు పైన తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసారు. ఆర్.సి.ఓ ఆగస్టిన్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ శిరీష ఆధ్వర్యంలో చార్జీల పెంపు పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్ల కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ .. 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు ప్రతి నెల 950 బదులుగా 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 కి,ఇంటర్ విద్యార్థులకు 1500 నుండి 2100 రూపాయలకు డైట్, కాస్మొటిక్ చార్జీలు 40 శాతం పెంచడం సంతోషం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యా ఎంపీ అరవింద్ సార్..
## లింకు రోడ్డును మరిచారా..?

ఎన్నికలలో ఇచ్చిన హామీని గుర్తు చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి నవంబరు 02:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం నుండి ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి వెళ్లే రహదారి లింకు రోడ్డు కిలోమీటర్ ఎనిమిది వందల సెంటిమీటర్లు ఆగిపోవడంతో అటవీ శాఖ అనుమతులు ఇవ్వని నేపథ్యంలో ఆగిన పనిని చేయిస్తానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వేముల కుర్తి గ్రామానికి కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నప్పుడు వచ్చిన మీరు అటు రోడ్డు ను పరిశీలించి రహదారి మరమ్మత్తులు , అటవీ శాఖ సంబంధిత అనుమతులు ఇప్పిస్తానని చెప్పి సంవత్సరం గడుస్తుంది అని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేముల కుర్తి బిజెపి నాయకుడు గుజ్జే గంగాధర్ తో కలిసి ఎంపీ ని కలిసారు. ఎంపీ అరవింద్ సార్ లింకు రోడ్డు లు మరిచారా అని గుర్తుచేసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఎంపీ అరవింద్ సమస్త అధికారులతో మాట్లాడి లింకు రోడ్డుకు అనుమతులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ వేముల కుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు గోడీల భూమేష్ గౌడ్, కోశాధికారి పుప్పాల నరేందర్, రాపర్తి దేవేందర్ ,కమిటీ సభ్యులు అంకతి రాజన్న, ఎస్కిల శ్రీనివాస్, నూనే సంతోష్, రాధారపు లింగం, గుడ్ల రాజేందర్, పల్లి పెద్దులు, మెగిలి స్వామి దాస్, తరి రాజ్ కుమార్, పట్నం లక్ష్మణ్, అక్కపెల్లి గోపాల్,గాంధారి శ్రీకాంత్,అల్లకుంట లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com